

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 26- 03 - 2025

4 పేజీలు




# డాక్టర్ లైంగిక వేధింపులు

# తాళ్ళలేక ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యయత్నం






## బొల్లినేని హాస్పిటల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా షెల్టన్ జంక్షన్ లో విద్యార్థులు నిరసన, మానవహారం

## బొల్లినేని యాజమాన్యం పై మరియు డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

రాజమహేంద్రవరం, మార్చి 25, మనం న్యూస్ : రాజమహేంద్రవరం బొల్లినేని (కిమ్స్) ఆసుపత్రిలో ఇంటర్నన్ షిప్ చేస్తున్న ఫార్మసీస్టు కాలేజీ విద్యార్థిని ని అదే హాస్పిటల్లో ఒక డాక్టర్ లైగింకంగా వేధించడంతో వేధింపులు భరించలేక ఆ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు విద్యార్థిని చికిత్స పొందుతున్న హాస్పిటల్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం హెూటల్ షెల్టన్ సర్కిల్ వద్ద బొల్లినేని హాస్పిటల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా న్యాయం చేయాలని నినాదాలతో మానవహారం నిర్వహించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా జీలుగు మిల్లి మండలం రాసన్నగూడెం కి చెందిన విద్యార్థిని వికాస్ ఫార్మసీ కాలేజీలో బి ఫార్మసీ చదువుతుంది. చివరి సంవత్సరం కావడంతో బొల్లినేని హాస్పిటల్లో ఇంటర్న్ షిప్ చేస్తుంది. ఇదే హాస్పిటల్లో పిఆర్ఓ గా ఉన్న డాక్టర్ దీపక్ విద్యార్థినిని గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వేధింపుల విషయమై విద్యార్థిని హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ యాజమాన్యం స్పందించ లేదని బాధితుల పేర్కొన్నారు. యాజమాన్యానికి ఫిర్యాదు చేసినందుకు దీపక్ విద్యార్థినిపై పలుసార్లు దాడి చేశారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థిని తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం నియోవెక్ 10 అనే ఇంజక్షన్ ను ఎక్కించుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని, సూసైడ్ లెటర్ కూడా రాసినట్లు తోటి విద్యార్థులు చెప్తున్నారు. రెండు రోజుల నుంచి చికిత్స పొందుతున్నప్పటికీ తల్లిదండ్రులను గాని బంధువులు కానీ తోటి విద్యార్థులు కానీ యాజమాన్యం అనుమతించడం లేదని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. తమ తమ అమ్మాయి మృతి చెంది ఉంటుందని, నిందితుడ్ని కాపాడేందుకు యాజమాన్యం వాస్తవాలను దాస్తుందని, యాజమాన్యంపై తమకు అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు, సంఘాల నాయకులు వాపోతున్నారు . సోమవారం రాత్రి సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసు పెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ రాత్రి ఒంటిగంట వరకు కేసు నమోదు చేయలేదని, తమ ప్రాంత ఎమ్మెల్యే తో ఫోన్ చేస్తేనే అప్పుడు నమోదు చేశారని తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలని ,నిందితుడు డాక్టర్ దీపక్ ను వెంటనే అరెస్టు చేయాలని , నిర్లక్ష్యం వహించిన హాస్పిటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### బాధితులు అధైర్య పడొద్దు : మాజీ ఎంపీ భరత్

బొల్లినేని ఆసుపత్రి యాజమాన్యం నిరంకుశ వైఖరితో ఒక విద్యార్థి ని తీవ్ర మనస్థాపానికి గురై ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటన పై మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ స్పందించారు. ఆసుపత్రి వద్ద నిరసన తెలియజేస్తున్న బాధ్యత కుటుంబీకులను, విద్యార్థులను, సంఘ నాయకులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ వేధింపులకు పాల్పడిన వైద్యుడిని తక్షణమే అరెస్టు చేయాలని ఈ విషయమై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధ్యత విద్యార్థినికి తాము అండగా ఉంటామని పేర్కొన్నారు.

## ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తం ఓరియంటేషన్ ప్రోగ్రాం

**డిపిఓ లావణ్య కుమారి**



విజయవాడ మార్చ్ 25 మనం ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య కుమారి ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తము ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈనెల 27వ తారీఖున జరగనున్నఉపసర్పంచ్ ఎన్నికలు,జరుగు గ్రామ పంచాయితీల ప్రిసైడింగ్, అధికారులు మరియు డివిజనల్ పంచాయతీ అధికారి హాజరై ఓరియంటేషన్ కార్యక్రమం లో, సూచనలు సలహాలు ఎలా నిర్వహించాలి అనే పలు అంశాలపై,డివిజనల్ పంచాయతీ అధికారి, జి ఎల్ ఎల్ వి ఎన్ రాఘవన్ ,మరియు జిల్లా పంచాయతీ అధికారి, సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది ఎన్టీఆర్ జిల్లాలో జి. కొండూరు మండలం కట్టుబడి పాలెం వత్సవాయి మండలం మంగొ లు, ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం విజయవాడ రూరల్ మండలం , రామవరప్పాడు, ఉప సర్పంచ్ ఎన్నిక లు ఈనెల 27వ తేదీన జరగనున్నాయని,జిల్లా పంచాయతీ అధికారి పి .లావణ్య కుమారి ప్రకటనలో తెలియజేశారు

## బ్రెయిలీ సాధనాలపై అవగాహన సదస్సు






రాజమండ్రి మార్చ్ 25 మనం ప్రతినిధి మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మి కోటిపల్లి బస్టాండ్ దగ్గర ప్రధాన తపాలా కార్యాలయం ప్రక్కన బాలికోన్నత పాఠశాలలో గల "జియాన్ అంధుల స్కూల్ " లో ప్రాంతీయ భాషలో దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు బ్రెయిలీ సాధనాలు పై అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జి, డిఎల్ఎస్ఎ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, పేద పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు న్యాయం అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో జిల్లా కోర్టు లలో న్యాయసేవాధికార సంస్థ ఏర్పాటు చేయబడిందని,న్యాయం పొందడానికి,ఏ విధమైన రుసుము చెల్లించనవసరం లేదని అన్నారు. అంధుల పాఠశాలలలో శ్రద్దగా చదువుకుని, ప్రభుత్వ ఉద్యోగాలు ఏందరో సంపాదించుకున్నారన్నారు. భగవంతుడు, అంధులకు, ప్రత్యేక సహజ జ్ఞానాన్ని, ప్రసాదించాడని, ఆ జ్ఞానాన్ని ఉపయోగించుకుని, పిల్లలందరూ మంచి భవిష్యత్తు కై పాటు పడాలన్నారు. వారికి అందుతున్న సదుపాయాల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవ రావు, మాట్లాడుతూ, తన డిపార్ట్మెంట్ తరపున ఏవిధమైన సహాయం కావలిసి వొచ్చినా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ అధికారి యు రాజు,టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బూడిద కాంట్రాక్టు టెండర్

## రాజకీయ వ్యూహాత్మక చదరంగం లో భాగమేనా...???



- కాంట్రాక్టర్ ల పాలిట కల్పతరువుగా మారనున్న బూడిద కాంట్రాక్ట్ టెండర్.. !!!
- అమరావతి నిర్మాణం లోనూ జాతీయ రహదారుల నిర్మాణం లోనూ బూడిద పాత్ర కీలకం...!!!
- కేవలం సిమెంట్ కంపెనీలకు వెళ్ళే ఫైన్ క్వాలిటీ బూడిద తో వచ్చే ఆదాయం కే టెండర్ మొత్తాన్ని కేటాయించడం పట్ల పలు అనుమానాలు వెలిబుచ్చుతున్న ప్రజలు...!!!

ఇబ్రహంపట్నం మార్చి 25 మనం న్యూస్ఎన్నికల సమయం లో ప్రజలపై 100 కోట్లు పెట్టుబడిగా పెట్టడానికి కూడా వెనుకాడని నాయకులు సహజవనరుల ద్వారా వందల కోట్లు వెనుకేసుకుంటున్న రాజకీయ నాయకులున్న ఈరోజుల్లో ఈప్రాంతం లోని కాసులు కురిపిస్తున్న విటిపి ఎస్ బూడిద అలాంటి వారి పాలిట వరంగా మారిందని చెప్పవచ్చు. ఎందుకంటే లోకల్ ప్రయారిటీ కింద ఏ, బి, సి, డి షిఫ్ట్ ల క్రింద స్థానిక లారీ లకు ఇప్పటి వరకూ విటిపిఎస్ యాజమాన్యం ఉచిత లోడింగ్ ఇస్తున్న మాట వాస్తవం. ఇక్కడ ఈ షిఫ్ట్ ఈ ప్రధానం. ఎందుకంటే ఈ షిఫ్ట్ లో రాజకీయ నాయకులు సూచించిన వారికి నాయకుల సూచన మేరకు రోజుకు ఒకటి లేదా రెండు ట్రిప్పులు ఉచిత లోడింగ్ చేస్తారని సమాచారం. ఇలా చేయడం వలన తమకు ప్రయోజనం శూన్యమని అందుకే బూడిద కాంట్రాక్టు ను తెరపైకి తెచ్చి ఉచిత లోడింగ్ వ్యవస్థ కు స్వస్తి పలికి, వారు ఖర్చు పెట్టిన కోట్లకు మరిన్ని రెట్లు ఆర్జించడానికే ఈ కాంట్రాక్టు టెండర్ అని వాదనలూ ఉన్నాయి

### కాంట్రాక్టర్ దక్కించుకునే వారి భవిష్యత్తు స్వర్ణయోగమేనా...???

వి టి పి ఎస్ నుండి వెలువడిన టెండర్ నోటీసు ద్వారా దక్కించుకునే కాంట్రాక్టు సంస్థల భవిష్యత్తు రాబోవు రోజుల్లో స్వర్ణ యుగమే అంటూ అందరూ చర్చించుకుంటున్నారు. ఎందుకంటే ఇప్పటికే వి టి పి ఎస్ కు ఫైన్ క్వాలిటీ బూడిద ద్వారా సంస్థకు 150 కోట్ల ఆదాయం వస్తుందని అదే ధరకు మొత్తం బూడిదను ఇతరులకు కట్టబెట్టడానికి నిర్ణయించుకుని ఇతరులకు అప్పజెప్పడానికి నిర్ణయించుకున్న సందర్భంలో సెకండ్ క్వాలిటీ మరియు లోకల్ గా ఉండే కాలువలో ఎత్తుకునే మొత్తం కలిపి కాంట్రాక్టు టెండర్ ధరకు మరిన్ని రెట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అమరావతి రాజధాని పునర్నిర్మాణం కాబట్టి అమరావతిలో రాజధాని పనులు ప్రారంభమైతే మరియు కొత్తగా విజయవాడ నుండి హైదరాబాదు వరకు రోడ్డు విస్తరణ నాగపూర్ హైవే ఇలా ప్రతి ఒక్క దాంట్లో వీటీపీఎస్ నుంచి వచ్చే బూడిద అవసరం ప్రదానం కానున్నదని అందువలన రాజకీయ నాయకులే కావాలని టెండర్ను వేయించుకునే దిశగా కూడా పావులు కదుపుతున్నారని, ఈ బూడిద కాంట్రాక్టు టెండర్లు తెరపైకి తీసుకువచ్చి ఈ టెండర్ను పిలవడం కూడా రాజకీయ నాయకుల వ్యూహాత్మక చదరంగంలో భాగమేనని కూడా చర్చించుకుంటున్నారు.

## మిని స్టేట్ బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం మార్చి 25 మనం న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఏప్రియల్ 4న భీమవరంలో జరిగే మిని స్టేట్ బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. జిల్లా బాడీ బిల్డింగ్ జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజర్ వలవల ఫణి మాట్లాడుతూ ఏప్రియల్ 4న భీమవరం టౌన్ హాల్లో 55, 60,65,70,75,80,85 కేజిల కేటగిరిలో పోటీలు జరుగుతాయని, ఛాంపియన్ అఫ్ ఛాంపియన్ కు రూ 25 వేలు ప్రైజ్ అందిస్తామని, అన్ని కేటగిరిలోని మొదటి మూడుస్థానంలోని విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ వైస్ ప్రెసిడెంట్ పత్తి సురేష్, జిల్లా ప్రెసిడెంట్ కఠారి రవిశంకర్, సెక్రటరీ షేక్ ఖాసీం, ట్రెజరర్ ఎం వాసు, పెంటకోటి శ్రీను, ఎస్కె హస్సి, వై ఉపేంద్ర, ఏసు ప్రకాష్, టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ళ నాగేశ్వరావు, పొత్తూరి బాపిరాజు, టౌన్ హాల్ అధ్యక్షులు కోళ్ల రామచంద్రరావు, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎన్.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఐగ్నైట్-2కె25 ఫెస్ట్



భీమవరం మార్చి 25 మనం న్యూస్ : స్థానిక డి.ఎన్ .ఆర్. ఇంజినీరింగ్ కళాశాల ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ మరియు సి.ఎస్.ఇ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్) డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో ఈ నెల 24 మరియు 25న ఫెస్ట్ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.అంజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఐగ్నైట్-2కె25 ఫెస్ట్ గురించి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు) మాట్లాడుతూ డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్న విధ్యార్థులకు వారి ప్రతిభను ప్రదర్శించటానికి మరియు సాంకేతిక నూతన నైపుణ్యాలను నేర్చుకోటానికి ఒక అద్భుతమైన వేదిక ఈ ఫెస్ట్ అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈ టెక్ ఫెస్ట్ లో మొదటి రోజు ప్రాజెక్ట్ ఎక్సపో , పోస్టర్ ప్రెసెంటేషన్, పేపర్ ప్రెజెంటేషన్, స్పెల్ బీ వంటివి నిర్వహించి రెండవ రోజు విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అనంతరం కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించామని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ మరియు సి.ఎస్.ఇ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్) విభాగాధిపతులు మరియు కన్వీనర్స్ కె.ఎస్.ఆర్ ప్రసాద్ మరియు ఎల్ బుజ్జిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యాలను , సృజనాత్మకతను పోటీతత్వమను బయటికి తీయటానికి , వారు నేర్చుకోటానికి వినూత్న ఆలోచలను ప్రదర్శించటానికి ,జ్ఞానమును పెంపొందిచటానికి, ఈ టెక్ ఫెస్ట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డీన్స్, టెక్ ఫెస్ట్ సమన్వయ కర్తలు స్టూడెంట్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాలతో రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలు



భీమవరం మార్చి 25 మనం న్యూస్ : సినీ నటులు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలను మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని టౌన్ వైడ్ మెగా ఫాన్స్ అధ్యక్షుడు చల్లా రాము అన్నారు. మంగళవారం బివి రాజు కళాశాల రోడ్డులోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలను పుట్టినరోజు వేడుకలను ప్రారంభించారు. రాము మాట్లాడుతూ మూడురోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, 26న దివ్యంగులకు నూతన వస్త్రాలు, అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు స్టీల్ కంచాలు, గ్లాస్లు, పండ్లు పంపిణి, 27న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, మెగా అభిమానులందరూ ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మెగా అభిమానులు యాసా అనిల్, కొప్పినీడి బాబి, కొప్పర్తి కోటి, యడ్లపల్లి రాంబాబు, చింతా లక్ష్మణ్, కోటిపల్లి చరణ్ ,వశిష్ట వర్మ, , కొప్పిశెట్టి ప్రసాద్, , యర్రం శెట్టిశ్రీను సురేష్ పాల్గొన్నారు.


## వేసవి నేపథ్యంలో ఏసీ డీల్స్ పై ఫ్లిప్‌కార్ట్ నూతన ప్రచారం




విజయవాడ: భారతదేశ స్వదేశీ ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్ ఆధ్వర్యంలో ఫ్లిప్‌కార్ట్ ప్రచారం రూపొందించినట్టు ఫ్లిప్‌కార్ట్ మీడియా విభాగ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు.తెలిపారు. ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు , కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి , చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం వెల్లడిస్తుందన్నారు.ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ. 26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ. 1,999 నుండి ప్రారంభమయ్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్‌లు రూ. 3,999 నుండి ప్రారంభమయ్యే కూలర్‌ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. "ఫ్లిప్‌కార్ట్ వద్ద , 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' ప్రచారంతో ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్ ద్వారా, దేశవ్యాప్తంగా గృహాలకు సరసమైన, విద్యుత్ ఆదా చేసే చల్లదనపు పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు , సౌకర్యవంతమైన చెల్లింపు అవకాశాలతో పాటు, అగ్ర శ్రేణి బ్రాండ్‌ల నుండి వచ్చిన విస్తృత శ్రేణి ఉత్పత్తులు , భారతీయ వినియోగదారుల మారుతున్న అవసరాలను తీరుస్తూ , విలువ ఆధారిత షాపింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుంది అని 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్‌కు చెందిన ఎన్‌సిడి విష్ణు శ్రీవాత్సవ్ తెలిపారు.

## మట్టపర్రు గ్రామంలో రి సర్వే పూర్తి

### తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్.



పోడూరు మార్చి 25 మనం న్యూస్ : మట్టపర్రు గ్రామంలో రిసర్వే పూర్తి అయినదని తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ తెలియజేశారు. మంగళవారం మట్టపర్రు గ్రామంలో, సర్పంచ్ దోమ్మటి శ్రీను అధ్యక్షతన, తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ ఆధ్వర్యంలో రైతులకు భూ సర్వే పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ మాట్లాడుతూ మట్టపర్రు గ్రామంలో రిసార్వె పూర్తయిన సందర్భంగా రైతులందరితో గ్రామసభ నిర్వహించడం జరిగిందని, అలాగే సర్వే జరిగిన వివరములను రైతులకు తెలియజేసి సర్వేలో ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తెలుపవలసినదిగా రైతులందరికీ 9(2) నోటీసులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో సిహెచ్ వెంకటేశ్వరరావు, కూటమి ప్రభుత్వం నాయకులు,రైతులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్ లో భారీ అగ్ని ప్రమాదం







- కొట్లాది రూపాయల మిర్చి అగ్నికి ఆహుతి
- అధునాతన యంత్రాలతో మంటలను ఆర్పే ప్రయత్నాలు
- నష్ట పోయిన రైతులను ఆదుకుంటాం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట మార్చి 25 మనం న్యూస్జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంటపాలెం నుండి తిరుమలగిరి రోడ్డులో గల సాయి తిరుమలగిరి అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్ లో సోమవారం అర్ధరాత్రి బారీ అగ్ని ప్రమాదం జరిగింది.దీనితో ఐదు అంతస్థులుగా ఉన్న కోల్డ్ స్టోరేజ్ లో ఆరు కాలం పాటు రైతులు పండించి నిల్వ ఉంచిన మిర్చి అగ్నికి ఆహూతి అయింది.రైతులకు కన్నీటి కడగండ్లను మిగిల్చింది. కో ల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం జరగటంతో దాన్ని పొగలు చుట్టుపక్కల గ్రామాలైన షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట శాంతినగర్ ,తొర్రకుంటపాలెం లకు వ్యాపించాయి . సమాచారం తెలియడంతో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ఘటనా స్థలానికి చేరి ఫైర్, పోలీస్ ,రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశారు.స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) స్వయంగా ఈ సంఘటన అధికారులతో కలిసి పనిచేయడం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది,పోలీసు సహకారంతో కలసి ఆర్పే ప్రయత్నాలను చేస్తున్నారు.రెవెన్యూ,మార్కెట్ యార్డు కమిటీ,మున్సిపల్ సిబ్బంది లు అర్ధరాత్రి నుండి అక్కడే ఉండి మంటల ఉధృతాని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు.బారీ అగ్ని ప్రమాద మంటలు అదులోకి రాకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేకంగా భారీ మంటలను ఆర్పడానికి అధునాతన వాహనాలను,మంటలార్పే కెమికల్ లిక్విడ్ వాహనాన్ని తీసుకొని వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నాలను చేస్తున్నారు.కొంత మేర మంటలు అదుపులోకి రావడంతో రికార్డులను మార్కెట్ యార్డు కమిటీ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సంఘటన పై నందిగామ ఆర్.డి.ఓ కె బాలకృష్ణ ని వివరగా కోరగా ... ఈ అగ్ని ప్రమాదంలో మార్చి 1 వ తేదీ నాటికి ప్రాధమిక అంచనా ప్రకారం సుమారు 385 మంది రైతులు మిర్చిని కోల్డ్ స్టోరేజ్ లో బ్యాగులను నిల్వ చేసారని,వీరిలో ఎక్కువ మంది రైతులు వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన రైతులే ఎక్కువ మంది ఉన్నారన్నారు.మార్కెట్ యార్డు వారి లెక్కల ప్రకారం మార్చి 1 వ తేదీ నాటికి 13960 మిర్చి బ్యాగులున్నాయని ఆయన అన్నారు.కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం వారు మాత్రం 35,000 మిర్చి బ్యాగులు ఉన్నాయని చెప్పుతున్నారని ఆయన తెలియజేశారు.మార్కెట్ యార్డు కమిటీ లెక్కల ప్రకారం సుమారు 4 కోట్ల మేర రైతులకు నష్టం జరిగినట్లు ఆయన తెలియజేశారు.ఈ విషయాన్ని యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు.కోల్డ్ స్టోరేజ్ కి ఇన్సూరెన్స్ రెన్యూవల్ పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఒక్కవేళ ఇన్సూరెన్స్ రెన్యువల్ కాకపోతే బ్యాంకు లో తీసుకున్న లోన్ల పరిస్థితులు ఏమౌతాయోనని కొంతమంది రైతులలో ఆవేదన చెందుతున్నారు.ఈ ఘటన పై స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక దృష్టి తో రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నారు. కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాద వార్త తెలియ గానే ఏపీ ఫైర్ డైరెక్టర్ జనరల్ (డి జీ) మాదిరెడ్డి ప్రతాప్ ఘటన స్థలానికి విచ్చేసి ఫైర్ సిబ్బంది సూచనలను చేశారు. నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, నందిగామ ఏసిపి, తిలక్ ,జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయ చర్యలను చేపట్టారు.

### నష్టపోయిన రైతులను ఆదుకుంటాం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట కోల్డ్ స్టోరేజీ దగ్ధం ఘటన దురదృష్టకరమని నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. అగ్ని ప్రమాద వార్త తెలియగానే ఘటన స్థలానికి చెరి న ఎమ్మెల్యే రాజగోపాల్ నందిగామ జగ్గయ్యపేట నుంచి ఫైర్ ఇంజన్లను రప్పించారు. సమీప కర్మాగారాల నుంచి ఫైర్ సేఫ్టీ అధికారులను పిలిపించి వారి సూచనలను సలహాలను తీసుకున్నారు. కీసర టోల్గేట్ వద్దగల సెంటినీ ఫ్యాక్టరీ వారితో మాట్లాడి లిక్విడ్ కంప్రెసర్ గ్యాస్ ట్యాంకర్ ను తెప్పించి మంటలను ఆర్పేందుకు అధికారులతో సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంతో కోల్డ్ స్టోరేజీలో మిర్చిని దాచుకున్న రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ఆదుకుంటామని అన్నారు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు అన్ని విధాల న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

### ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం పరిశీలన

అగ్ని ప్రమాదానికి గురైన ఓల్డ్ స్టోరేజీని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం పరిశీలించారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అధికారులతో ఆయన మాట్లాడారు. మిర్చి దాచుకున్న రైతులతో ఆయన మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త యువ నేత శ్రీరామ్ చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితర నేతలు పాల్గొన్నారు.

# రోజూ గుప్పెడు బాదంతో చక్కని ఆరోగ్యం



న్యూట్రీషియన్, వెల్‌నెస్ కన్సల్టెంట్ శీలా కృష్ణస్వామి



గాంధీనగర్ మార్చి 25 మనం న్యూస్ :రోజూ ఆహారంలో గుప్పెడు బాదం తీసుకుంటే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని ప్రముఖ న్యూట్రీషియన్, వెల్‌నెస్ కన్సల్టెంట్ శీలా కృష్ణస్వామి అన్నారు. కాలిఫోర్నియాలోని బాదం పప్పు బోర్డ్ ఆధ్వర్యాన విజయవాడలోని హెూటల్ వివంతాలో మంగళవారం 'రోజుకు ఒక గుప్పెడు బాదం పప్పులు%-%నేటి వేగవంతమైన జీవనశ్కెలిలో ఆరోగ్యానికి తోడ్పడటానికి సహజ విధానం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. శీలా కృష్ణస్వామితోపాటు సంస్థ వ్యవస్థాపకురాలు, ప్రముఖ మోడల్ ప్రజ్ఞా అయ్యగారి, పలువురు ప్రముఖులు పాల్గొని సందేశం ఇచ్చారు. ప్రస్తుత వేగవంతమైన జీవన విధానంలో సమతుల్య ఆహారం ఆవశ్యకతను వివరించారు. శీలా కృష్ణస్వామి మాట్లాడుతూ సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల మధుమేహం, గుండెజబ్బులు, ఊబకాయం వంటి జీవనశ్కెలి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ఈ జీవన శ్కెలి వ్యాధుల కారణంగా ప్రతి సంవత్సరం భారతదేశంలో ఆరు మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. మన దేశంలో 2030 నాటికి ఆరు ట్రిలియన్ల మందిని దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ క్రమంలో సమతుల్య ఆహారం కోసం బాదం వంటి సహజ ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. డ్రై ఫ్రూట్స్‌లో రారాజు అయిన క్యాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, క్యాల్షియం, డ్కెటరీ ఫైబర్, జింక్ వంటి 15 రకాల పోషకాలు సమృద్ధిగా ఉంటాయని వివరించారు. వీటిని తినడం వల్ల రక్తంలో చెక్కర నియంత్రణలో ఉంటుందని, బరువు తగ్గుతారని, రోగ నిరోధక శక్తి పెంచుతుందని, చెడు కొలెస్ట్రాలను తగ్గించి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని చెప్పారు. అందువల్ల బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ అల్ట్రా ప్రాసెస్డ్ స్నాక్స్‌కు బదులుగా బాదం వంటి సహజ ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ప్రజ్ఞ అయ్యగారి మాట్లాడుతూ బాదం తినడం వల్ల చర్మసౌందర్యం కూడా మెరుగుపడుతుందని, ఒక మోడల్‌గా తాను అనుభపూర్వకంగా ఈ విషయాన్ని గుర్తించానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్‌జే సౌజన్య సంధానకర్తగా వ్యవహరించారు.

# హెచ్.పి.సి.ఎల్. పెట్రోల్, గేల్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్





తాళ్లపూడి, 25 మార్చి (మనం న్యూస్ )వైజాగ్ నుండి సికింద్రాబాద్ వరకు భూమి లోపల ప్రక్క ప్రక్కనే నడిచే ఎచ్.పి.సి.ఎల్ పెట్రోల్, గైల్ గ్యాస్ పైప్ లైన్ లు నడుస్తోన్న ప్రాంతం లో ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అటువంటి సమయం లో పెట్రోల్, గ్యాస్ కంపెనీల తరుపున సిబ్బంది చేపట్టే అత్యవసర చర్యలు పై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తాళ్లపూడి మండలం లోని పోచవరం వద్ద ఔట్ (ఆఫ్) సైడ్ మాక్ డ్రిల్ల్ నిర్వహించారు. ఎచ్.పి సి.ఎల్, గైల్ సంస్థ సంయుక్తం గా నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ల్ కార్య క్రమానికి ప్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆర్.త్రినాధ్ రావు ఆధ్యక్షత వహించారు. పంట పొలాల్లోంచి వెళ్లిన పైప్ లైన్ వద్ద అనుకోకుండా పైపులైన్ లీక్ అయితే ప్రజలు అత్యవసరంగా ఆ ఏరియా లో వుండే ప్రతినిధి కి సమాచారం అందిస్తే వెంటనే అంబులెన్స్, ఫైర్ కార్, పెట్రోల్ ను నింపుకునే వాహనం, తమ సంస్థల సిబ్బంది సమీకరించి ప్రమాదాన్ని ఎలా నివారించాలో చకచకా చర్యలు తీసుకునే విధానాన్ని వెల్లడించారు. మంటలను అదుపు చేసే విధానాలను ప్రదర్శన రూపం లో వెల్లడించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ పి.నంది, పరిశ్రమల జనరల్ మేనేజర్ వి. రమణడి.ఎఫ్.ఓ మార్టిన్ లూథర్ కింగ్, హెచ్.పి.సి.ఎల్ చీఫ్ మానేజర్ పంకజ్ కుమార్, ఫ్యాక్టరీస్ఇన్స్పెక్టర్ జి.స్వాతి,గైల్ డి.జి.ఎం ఎం.భట్టాచార్య, ఆర్.టి.ఓ సీ.ఎచ్.సంపత్ కుమార్, తాళ్లపూడి ఇంచార్జి తహశీల్దార్ మోహన భారతి, మండల మెడికల్ ఆఫీసర్ హారిక గుప్తా, పోచవరం పంచాయతీ సెక్రటరీ రామ లక్ష్మీ, వి.ఆర్.ఓ సాయి, గజ్జరం సర్పంచ్ రాంబాబు, నాయకులు పిట్టా శ్రీను, ఎలిపే రాజు చుట్టుప్రక్కల ఫ్యాక్టరీ ల సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొని తమ తమ అభిప్రాయాలు తెలిపారు. గ్రామాల మీదుగా పంట భూములు మీదుగా నడిచే ఈ పైప్ లైన్ వల్ల ప్రమాదం జరిగితే సమాచారం అంద చేసేందుకుసంబంధిత ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజమహేంద్రవరం ఆర్.టి.ఓ, సి.ఎచ్సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఒకే టవర్ ను పలు ప్రవేట్ కంపెనీలు వినియోగించు కుంటున్నట్లే, గైల్ కానీ, ఎచ్.పి కానీ ఎవరికి వారు సర్వైలెన్స్ పెట్టుకునే కంటే, జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుంటే ఇంకా మంచి సేవలు అందించవచ్చని అభిప్రాయం తెలిపారు. పంచాయతీ ల స్థాయి లో అవగాహన కల్పిస్తే బాగుంటుంది అని సర్పంచ్ రాంబాబు తెలిపారు. పంట పొలాల్లో కొనసాగే ఈ పైప్ లైన్స్ వల్ల ప్రమాదాలు ఎదుర్కొనే రైతులు కు మాక్ డ్రిల్ లో ప్రాధాన్యత ఉండాలని, వారిని సమావేశాలకు హాజరయ్యేలా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఫ్యాక్టరీలు, గ్యాస్, ఆయిల్ సంస్థలు కున్న సి.ఎస్.ఆర్ ఫండ్ నుంచి వీటి పరిధి లో గల గ్రామాల లో ప్రజల సంక్షేమానికి సహకరం అందించాలని కోరారు. మాక్ డ్రిల్ల్ ద్వారా అవగాహన కల్పించటంలో తీసుకోవాల్సిన మరికొన్ని సూచనలు జాగ్రత్తలు, తెలిపారు. ప్రజలందరికీ భద్రత కల్పిస్తామని, అలాగే ప్రమాదాలు జరిగితే ప్రజలు కూడా స్థానిక అధికారులకు చెప్పాల్సిన బాధ్యత ఉందని ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ స్వాతి తెలిపారు. ఎమెర్జెన్సీ నెంబర్లు ముఖ్యమైన ప్రదేశాల్లో పెట్టాలి అని డి.ఎఫ్.ఓ తెలిపారు. సెల్వం, విశ్వాస్, శ్రీనివాస్, పైడి గణేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదం జరిగిన కోల్డ్ స్టోరేజీని పరిశీలించిన జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను





**రైతులను ఆదుకోవాలని పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరతాం**

జగ్గయ్యపేట మార్చి 25 మనం న్యూస్అగ్ని ప్రమాదం జరిగిన కోల్డ్ స్టోరేజీ ఘటనా స్థలాన్ని జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పరిశీలించారు.నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, ఏపీ ఫైర్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ తదితర అధికారులతో ప్రమాద ఘటనకు గల కారణాలు తీసుకుంటున్న చర్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూజగ్గయ్యపేటలోని తొర్రగుంటపాలెంలో సాయి తిరుమల కోల్డ్ స్టోరేజీ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురికావడం దురదృష్టకరమని జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆవేదన వ్యక్తం చేశారు. కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదానికి గురికావడం దురదృష్టకరమన్నారు. ఈ గోడౌన్ లో ఏడాది నుంచి దాదాపు 400 మంది రైతులు మిర్చి, అపరాలు ( పప్పు ధాన్యాలు)ను నిల్వ ఉంచారని చెప్పారు. ఈ ప్రమాదంతో సుమరు రూ. 20 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రైతులు అధైర్యపడొద్దని ఉదయభాను భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరతామని ఆయన తెలిపారు. అలాగే కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం కూడా రైతులకు న్యాయం చేయాలని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్నడూ ఇలాంటి అగ్నిప్రమాద ఘటనలు సంభవించలేదని ఉదయభాను అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మరణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

- వాస్తవాలేమిటో పోలీసులు నిగ్గుతేల్చాలి
- కూటమి ప్రభుత్వం భాధ్యత వహించాలి :మాజీ ఎంపీ మార్గాని భరత్



రాజమహేంద్రవరం, మార్చి 25, మనం న్యూస్ : పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి వాస్తవాలేమిటో నిగ్గుతేల్చాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కోరారు. పాస్టర్ మరణం ప్రమాదమని కొందరు, అనుమాస్పదంగా ఉందని మరికొందరు పేర్కొంటున్న నేపథ్యంలో వాస్తవాలేమిటో పోలీసులు సమగ్ర దర్యాప్తులో తేల్చాలని ఆయన కోరారు. ప్రవీణ్ పగడాల భౌతిక కాయానికి పోస్ట్ మార్టం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరకు తీసుకు రావడంతో పెద్దఎత్తున జనం అక్కడికి చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం భరత్ అక్కడకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్బంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ తనకు ప్రాణహాని ఉందని వారం రోజుల క్రితం సోషల్ మీడియాలో పాస్టర్ ప్రవీణ్ ఒక పోస్టు పెట్టారని ఇక్కడవాళ్ళు చెబుతున్నారని ఆయన అన్నారు. ఒక మంచి పాస్టర్ అని అందరూ చెబుతున్నారని అందుకే ఇంతమంది క్రైస్తవ లోకం ఇక్కడకు వచ్చి జరిగిన అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారని భరత్ పేర్కొన్నారు. అయితే ఏదీ పూర్తిగా తెలీకుండా ఒక నిర్ధారణకు రాలేమని, అందుకే పోలీసులు దర్యాప్తు చేసి ప్రమాదమా, అనుమానాస్పద మరణమా అనేది తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి వాస్తవాలు, పూర్వాపరాలను వెలుగులోకి తేవాలని ఆయన డిమాండ్ చేసారు. నల్లజర్ల మండలంలోని ఒక గ్రామంలో డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రెండురోజుల క్రితం చెప్పుల దండ వేయడం శోచనీయమని భరత్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినతరువాత క్రైస్తవ లోకంపైనా, దళితులపైనా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే దీనివెనుక ఎవరున్నారు, ఎవరు చేయిస్తున్నారు అనేది ప్రజలు గమనించాలన్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా ఇలాంటి ఘటనలపై బాధ్యత వహించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భరత్ డిమాండ్ చేసారు. పోలీసు డిపార్ట్ మెంట్ కూడా ఇలాంటి ఘటనలపై స్పందించి, తక్షణం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరూ కూడా విద్వేషాలు రెచ్చగొట్టడం మంచి పద్ధతి కాదని, అన్ని మతాలకు గౌరవం ఇవ్వాలని, మతసామరస్యంతో ఉండాలని భరత్ స్పష్టంచేసారు.

## అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖ సీఎం సహాయనిధి..

**45 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...**



రాజమహేంద్రవరం, మార్చి 25,మనం న్యూస్ :అభాగ్యుల జీవితాల్లో కాంతిరేఖలా సీఎం సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, మన ముఖ్యమంత్రి చంద్రన్న అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, వైద్య ఖర్చులు భారమై ఆర్థిక స్థోమత లేని అనేకమంది పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో భరోసానిస్తుందని తెలిపారు. రూరల్ నియోజకవర్గానికి సంబంధించి పెద్ద మొత్తంలో 42 మంది లబ్ధిదారులకు 45 లక్షల రూపాయలు అందించారని, పేద ప్రజలకు నేనున్నానంటూ చేయూత అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతుందని అన్నారు. ఏ.పీ ని గాడిన పెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్త నేతృత్వంలో అమరావతి రాజధాని పునర్నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, జలవనరులు, రోడ్లు, రవాణా, ఎయిర్పోర్ట్, సి పోర్ట్ అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రంలోకి దేశ, విదేశీ పెట్టుబడులు వస్తున్నాయని, లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

## ఆస్తి పన్ను బకాయిల వడ్డీ రాయితీ 50% సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ విజయ సారథి**



పాలకొల్లు, మార్చి 25, మనం ప్రతినిధిపాలకొల్లు పురపాలక సంఘ పరిధిలో 2024- 25 సంవత్సరానికి గాను ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలపై ఉన్న వడ్డీ పై 50%రాయితీ ఈ నెలాఖరు లోపుగా చెల్లించిన వారికి ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి విజయ సారది మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయాల్లోనూ, సచివాలయం కార్యాలయం ల లో ను చెల్లించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజయ సారథి కోరారు.

## నవోదయకు ఎంపికయిన పెదగరువు పాఠశాల విద్యార్థి



పాలకొల్లు, మార్చి 25,మనం ప్రతినిధి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెదగరువు , పాలకొల్లు మండలం నందు 5వ తరగతి చదువుతున్న మంతెన వెంకట రిషి శ్లోక్ అనే విద్యార్థి నవోదయకు ఎంపికయ్యాడు. 6వ తరగతిలో చేరుట కొరకు ది 18- జనవరి-2025 న జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ - 2025 పరీక్ష రాసి, ఈ రోజు విడుదల అయిన ఫలితాలలో ఎంపికగుట జరిగినది. ఈ విద్యార్థికి పాలకొల్లు మండల విద్యాశాఖాధికారులు జి వీరాస్వామి, ఆర్ ఎన్ వి జి శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిల్లా సురేష్ బాబు, సహోధ్యాయులు పంపన లక్ష్మీనారాయణ, పాఠశాల ఎస్ ఎం సి ఛైర్మన్ కోటి విజయ లక్ష్మి, వైస్ చైర్మన్ పసుపులేటి ధనలక్ష్మి మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## వూటుకూరి కి చిరు సత్కారం



అమలాపురం మార్చి 25 మనం ప్రతినిధి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని ఆదివారం పేట గ్రామ దేవాంగ ప్రముఖులు ఆయన ఛాంబర్లో మంగళవారం కలిసి ఆయనకు చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు నక్కిన దొరబాబు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బల్ల సుధాకర్ (ఎంపీటీసీ ) అల్లక రాజు కొండా శేషయ్య అల్లక వీర వెంకట సత్యనారాయణ పిచ్చిక వీరభద్రరావు అల్లక చంద్రరావు బాలాజీ ఉప్పు వీర్రాజు పిచ్చికి పుల్లారావు నక్కిన శ్రీనివాస్ అల్లాడ రమా నాగరాజు బట్టు టాక్సీరామ్ వూటుకూరి వీరబ్రహ్మం (బాబి) తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాట్లాడుతూ మనమందరం కలిసి సమష్టిగా ముందుకు తీసుకునివెళ్లాలి అని పిలుపునిచ్చారు

## నిర్విరామంగా ప్రతి మం గళవారం జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ.



జగ్గంపేట మార్చి 25:మనం న్యూస్. ప్రతి మంగళవారం కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద డొక్కా సీతమ్మ ఉచిత భోజన క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు, చిన్న చిన్న వ్యాపారులు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ కి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి స్వయం గా పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట టౌన్ లో సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సూరంపాలెం బాలు,రాజనాల శ్రీను,ఉలిసి ఐరాజు,మాదారపు వీరబాబు,బొడ్డుకొండ వెంకటరమణ, కురుమళ్ళ నాగేశ్వరావు, కనకరాజు, అడబాల వీరబాబు,గంధం శ్రీనివాస్, గోకేడ రమణ, డ్రిల్ మాస్టారు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నీట్ 4.0 తో ప్రెప్ఇన్‌స్టా భాగస్వామ్యం



గుంటూరు మర్చి 25 (మనం బ్యూరో ) : ప్రముఖ ప్లేస్‌మెంట్ సన్నాహక వేదిక ప్రెప్ఇన్‌స్టా ఇప్పుడు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) 4.0 నేషనల్ ఎడ్యుకేషనల్ అలయన్స్ ఫర్ టెక్నాలజీ కార్యక్రమంలో భాగమైందని సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా భారతీయ విద్యార్థులను పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు, పోటీతో కూడిన అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తుందన్నారు. దేశంలో సాంకేతిక విద్యను మార్చే ప్రెప్ఇన్‌స్టా కోర్సులు ఇప్పుడు నీట్ 4.0 పోర్టల్ ద్వారా పొందవచ్చున్నారు. 2019లో స్థాపించిన ప్రెప్ఇన్‌స్టా జనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలలో విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించడంపై దృష్టి పెడుతుందన్నారు. బిగ్ 4, ఫాంగ్ సహా అగ్రశ్రేణి ప్రపంచ కంపెనీలలో ప్లేస్‌మెంట్లు పొందడంలో విద్యార్థులకు ఈ కార్యక్రమాలు సాయపడతాయన్నారు. అంతే కాదు ప్రతి విద్యార్థి ప్లేస్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ట్రాక్ చేసేందుకు, వారి పనితీరు పర్యవేక్షించడానికి, అనుకూలమైన అసెస్‌మెంట్స్ నిర్వహించడానికి %ఝుఝు% టూల్‌తో కాలేజీ మేనేజ్‌మెంట్‌కు ప్రెప్ఇన్‌స్టా సాయపడుతుందన్నారు. ప్రెప్ఇన్‌స్టా సహ-వ్యవస్థాపకుడు మనీష్ అగర్‌వాల్ మాట్లాడుతూ, ఏఐసీటిఈ, నీట్ కార్యక్రమంతో భాగస్వామ్యం భారతదేశంలో సాంకేతిక విద్య భవిష్యత్‌ను మార్చే దిశగా ఒక అడుగు వేసిందిన్నారు. కెరీర్‌కు కావాల్సిన నైపుణ్యాలకు తగ్గట్టుగా విద్యార్థులను సిద్ధం చేసి వేగంగా ఎదుగుతున్న ఉద్యోగ మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు వచ్చేలా చూడటం మా వచ్చే ఆర్థిక సంవత్సంరలో తన నెట్‌వర్క్‌ను 250ం కాలేజీలకు విస్తరించాలన్నది ధ్యేయంగా పెట్టుకుందన్నారు. 2019లో విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన నీట్ కార్యక్రమం, విద్యార్థులు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా అణిచివేతకు గురయ్యే నేపథ్యం కలిగిన వారికి సాంకేతిక విద్యా పరిష్కారాలు చూపి వారి ఉపాధి అవకాశాలు పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించిందన్నారు.

## దొంగిలించిన సాఫ్ట్వేర్ ఉద్యోగి లాప్టాప్ ను స్వాధీనం చేసుకున్నాం





గాంధీనగర్ మార్చి 25 మనం న్యూస్: హైదరాబాదు నుంచి కాకినాడ రైలులో ప్రయాణిస్తున్న ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగిని గుడిమెట్ల భానుప్రియ వద్ద నుంచి విజయవాడ రైల్వే స్టేషన్ లో దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లాప్టాప్ ను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశామని ప్రభుత్వ రైల్వే పోలీస్ సీఐ జేవి రమణ తెలిపారు. విజయవాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో జేవీ రమణ మాట్లాడుతూ మార్చి 16వ తేదీన తమకు అందిన ఫిర్యాదు మేరకు ఆధునిక సాంకేతికతను వినియోగించి రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు వద్ద నుంచి దొంగతనం చేసిన బ్యాగును స్వాధీనం చేసుకుని 15 లక్షల అరవై రెండు వేల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలు, లాప్టాప్ ను రికవరీ చేశామన్నారు.నిందితులు పుచ్చకాయల నరేష్ ,షేక్ హైమద్ లను కూకట్పల్లి రాఘవేంద్ర మెన్స్ హాస్టల్ లో అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితులుపై విజయవాడ గవర్నర్ పేట పోలీస్ స్టేషన్లో ఇప్పటికే కేసు ఉందన్నారు. నిందితులు ఇద్దరు పలు కేసుల్లో పాత నేరస్తులుగా ఉన్నారన్నారు. విలాసాలకు ఆలవాటు పడి చోరీలకు పాల్పడుతున్నారన్నారు.నిందితులను వైద్య పరీక్షల చేయించిన అనంతరం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని తెలిపారు. నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న లాప్టాప్లను బాధితులకు అప్పగిస్తామన్నారు.

## నీట్ 4.0 తో ప్రెప్ఇన్‌స్టా భాగస్వామ్యం



విజయవాడ, మర్చి 25 (మనం న్యూస్) : ప్రముఖ ప్లేస్‌మెంట్ సన్నాహక వేదిక ప్రెప్ఇన్‌స్టా ఇప్పుడు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) 4.0 నేషనల్ ఎడ్యుకేషనల్ అలయన్స్ ఫర్ టెక్నాలజీ కార్యక్రమంలో భాగమైందని సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా భారతీయ విద్యార్థులను పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు, పోటీతో కూడిన అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తుందన్నారు. దేశంలో సాంకేతిక విద్యను మార్చే ప్రెప్ఇన్‌స్టా కోర్సులు ఇప్పుడు నీట్ 4.0 పోర్టల్ ద్వారా పొందవచ్చున్నారు. 2019లో స్థాపించిన ప్రెప్ఇన్‌స్టా జనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలలో విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించడంపై దృష్టి పెడుతుందన్నారు. బిగ్ 4, ఫాంగ్ సహా అగ్రశ్రేణి ప్రపంచ కంపెనీలలో ప్లేస్‌మెంట్లు పొందడంలో విద్యార్థులకు ఈ కార్యక్రమాలు సాయపడతాయన్నారు. అంతే కాదు ప్రతి విద్యార్థి ప్లేస్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ట్రాక్ చేసేందుకు, వారి పనితీరు పర్యవేక్షించడానికి, అనుకూలమైన అసెస్‌మెంట్స్ నిర్వహించడానికి %ఝుఝు% టూల్‌తో కాలేజీ మేనేజ్‌మెంట్‌కు ప్రెప్ఇన్‌స్టా సాయపడుతుందన్నారు. ప్రెప్ఇన్‌స్టా సహ-వ్యవస్థాపకుడు మనీష్ అగర్‌వాల్ మాట్లాడుతూ, ఏఐసీటిఈ, నీట్ కార్యక్రమంతో భాగస్వామ్యం భారతదేశంలో సాంకేతిక విద్య భవిష్యత్‌ను మార్చే దిశగా ఒక అడుగు వేసిందిన్నారు. కెరీర్‌కు కావాల్సిన నైపుణ్యాలకు తగ్గట్టుగా విద్యార్థులను సిద్ధం చేసి వేగంగా ఎదుగుతున్న ఉద్యోగ మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు వచ్చేలా చూడటం మా వచ్చే ఆర్థిక సంవత్సంరలో తన నెట్‌వర్క్‌ను 250ం కాలేజీలకు విస్తరించాలన్నది ధ్యేయంగా పెట్టుకుందన్నారు. 2019లో విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన నీట్ కార్యక్రమం, విద్యార్థులు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా అణిచివేతకు గురయ్యే నేపథ్యం కలిగిన వారికి సాంకేతిక విద్యా పరిష్కారాలు చూపి వారి ఉపాధి అవకాశాలు పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించిందన్నారు.

## బాలికలకు ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు




భీమవరం మార్చి 25 మనం న్యూస్ : 18 సం. లోపు పిల్లల సంరక్షణ కొరకు ఏర్పడిన చట్టమే పోక్సో చట్టమని, లైంగిక వేధింపులకు గురవుతున్న పిల్లలు ధైర్యంగా ఉండి టీచర్ల దృష్టికి గానీ, తల్లిదండ్రుల దృష్టికి గానీ తీసుకువస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని" భీమవరం 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ డి. ధనరాజు అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం ఎస్.సి మరియు బి.సి గవర్నమెంట్ బాలికల వసతి గృహంలో ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించుటకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్), ప్యానల్ న్యాయవాదులు బి.సురేష్ కుమార్, ఎం.బి భవాని, బి.లోకేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్లు జె.ఎస్ సుధామ, వి.శ్రీలక్ష్మి, పి.సూర్యనారాయణ, చాంద్ బాషా, హాస్టల్ వార్డెన్లు సి.హెచ్.భానుమణి, జి.శ్యామల, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి పట్ల కొత్తపల్లి నిరాశక్తిత మరొకరికి అప్పగించే అవకాశం?



పాలకొల్లు, మార్చి 25, మనం ప్రతినిధి:కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి పట్ల మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు నిరాశక్తత తో ఉన్నట్లు సమాచారం. కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి తీసుకుంటే కేవలం తాను ఒక్క కాపు సామాజిక వర్గానికే పరిమితమైనట్లు సమాజంలో గుర్తింపు అయిపోతానని, తాను అన్ని సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తిని అని అందువల్ల ఒకే సామాజిక వర్గానికి చెందిన కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవిని తీసుకోకుండా నిరాకరిస్తున్నట్లు సమాచారం. అందుకే కొత్తపల్లికి కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూటమి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కొత్తపల్లి మాత్రం ఇంతవరకు ప్రమాణ స్వీకారం చేయలేదని తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న తూర్పుగోదావరి కి చెందిన ఓ నేత ఈ పదవిని ఛేజిక్కించుకునేందుకు ఇప్పటికే పైరవీలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే మనసు మార్చుకుని ఈ చైర్మన్ పదవిని కొత్తపల్లి తీసుకుంటారా లేదంటే మరో వారం రోజుల్లో ఎవరికి సీఏం చంద్ర బాబు నాయుడు ఇస్తారా అనేది వేచి చూడాల్సిందే మరి.

## జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించిన పుట్టగుంట సతీష్ కుమార్



హనుమాన్ జంక్షన్:మార్చి 25 మనం న్యూస్ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనునిత్యం వార్తా సేకరణలో నిమగ్నం అయిన జర్నలిస్టులు స్వీయ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ , విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ పేర్కొన్నారు.హనుమాన్ జంక్షన్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ద్వారా ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. పోస్టల్ డిపార్ట్ మెంట్, నివియాబూపా ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు ప్రమాద బీమా సదుపాయం లభిస్తుంది. మంగళవారం హనుమాన్ జంక్షన్ లో తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీమా పత్రాలను పంపిణీ చేసారు.విలేఖరులకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఆపద సమయంలో నేనున్నాను అని భరోసా ఇస్తున్నారని ఈ సందర్భంగా పుట్టగుంటను పలువురు జర్నలిస్టులు కొనియాడారు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, జర్నలిస్టు సంఘం నాయకులు , లయన్ తాడి రంగారావు, అక్కినేని ఫణి, మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం, రెడ్డి రఘుబాబు, కొమ్మూరు పవన్, తవ్వా కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు,

## ఆస్థిపన్నుపై 50% వడ్డీరాయితీ పన్నును చెల్లింపుదారులు వినియోగించుకోవాలి

**-కమిషనర్ కేతన్ గార్గ్**



రాజమహేంద్రవరం, మార్చి 25, మనం న్యూస్ : పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం వడ్డీలో 50% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆస్థిపన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కేతన్ గార్గ్ కోరారు. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలో ఇంటిపన్ను, ఖాళీస్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధసంవత్సరానికి జూన్ నెలాఖరులోపు మరియు రెండవ అర్ధ సంవత్సరానికి డిశంబరు నెలాఖరులోపు పన్ను చెల్లించని యెడల 2% వడ్డీతో కలిపి చెల్లించవలసి ఉంటుంది. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మరియు పురపాలక సంఘాల నగరపాలక సంస్థలలో పేరుకుపోయిన పన్ను బకాయిలు వసూలు మెరుగుపరుచుటకు, ఆస్థిపన్ను మరియు ఖాళీస్థలాల పన్ను బకాయిలను ది.31-03-2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట్లయితే, అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.46, ఎం.ఎ. యు.డి. (సి2) డిపార్టుమెంటు, ది.25-03-2025 లో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం ఆస్థి మరియు ఖాళీస్థలాల పన్ను బకాయిలను అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు మరియు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను 50% వడ్డీతో ది.31-03-2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చు, ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీ కట్టిన వారందరికి కూడా వర్తించును, సదరు వడ్డీలో 50% రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమకాబడును. కావున ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగపరుచుకొని మీ యొక్క ఆస్థి మరియు ఖాళీ జాగా పన్ను బకాయిలని 50% వడ్డీతో ఒకేసారి ది.31-03-2025 లోపు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకొనవలసినదిగా కోరారు.

## ఉప్పూడిలో ఆక్వా జోన్ పై గ్రామసభ



కాట్రేనికోన మార్చి 25 మనం న్యూస్ : మండల పరిధిలోని ఉప్పూడి పంచాయితీ నందు మంగళవారం సర్పంచ్ రం బాల రమేష్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి వాటిని ఆక్వా చెవులుగా మార్చుకునే అవకాశాన్ని గురించి రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో తాసిల్దార్ సునీల్ కుమార్, వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఎఫ్ డి ఓ గోపాలకృష్ణ, ఉప్పూడి ఉప సర్పంచ్ తాళ్ల సూర్యనారాయణ, ఎంపీటీసీ వీరబాబు , నీటి సంఘం అధ్యక్షులు బండారు ఏసు , మాగాపు పట్టాభి, రంబాల చౌదరి బాబు, ర్యాలీ బద్రి, పంచాయితీ కార్యదర్శి బాగయ్య, వి ఆర్ ఓ టీ జగదీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు. కాట్రేనికోన, చెయ్యేరు, చిర్రయాణం గ్రామాలలో సర్పంచ్ లు గంటి వెంకట సుధాకర్, చెల్లి సురేష్, ఓలేటి మంగాదేవి అధ్యక్షతన గ్రామ సభలో నిర్వహించారు. కార్యక్రమాలలో ఇరిగేషన్, భూగర్భ జల శాఖ, మత్స్య శాఖ సహాయకులు, వ్యవసాయ శాఖ సహాయకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు

## హుండీ ఆదాయం లెక్కింపు



సఖినేటిపల్లి మార్చి 25 మనం న్యూస్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందుహుండీలు తెరచి లెక్కించగా 39 రోజులకుగాను (14-02-2025 నుండి 25-03-2025) ప్రధాన ఆలయ హుండిల ద్వారా :- రూ.25,86,985/-గుర్రలక్క అమ్మవారి హుండీ :- రూ. 20,676/-అన్నదానం హుండిల ద్వారా :- రూ. 41,152 /- మొత్తం:-రూ. 26,48,813/- ఆదాయం వచ్చియున్నదని దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ వి సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమము దేవదాయ అమలాపురం తనిఖీదారు జే . రామలింగేశ్వరరావు పర్యవేక్షణలో , స్థానిక ఎంపీటీసీ బైరా నాగరాజు , సర్పంచ్ కొండా జాన్ బాబు మరియు పల్లిపాలెం సర్పంచ్ ఒడుగు శ్రీనివాస్ సమక్షములో ఆలయ సిబ్బంది హుండీలు తెరచి లెక్కించుట జరిగినది. పలు దేశాల విదేశీ కరెన్సీ వచ్చియున్నదని అయన తెలిపారు

## రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి




జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ గొల్లప్రోలు మార్చి 25 మనం న్యూస్. రైతులు ప్రకృతి విధానంలో వ్యవసాయం చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఈ ఏడాది ప్రభుత్వం బడ్జెట్ లో 114 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు.సేంద్రీయ వ్యవసాయ విధానం ద్వారా సాగు చేసిన ఉత్పత్తులకు డిమాండ్ ఉండడంతో ధర అధికంగా లభిస్తుందన్నారు.రసాయనిక మందులు వినియోగించిన పంటను పలు దేశాలు కొనుగోలు చేయడం లేదని తెలిపారు.వరి సాగు ద్వారా అంతంత మాత్రంగానే ఆదాయం వస్తుందని దీంతో పంట గిట్టుబాటు కాక రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. సమీకృత వ్యవసాయ విధానం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. పంటలను ప్రోతగత ఏడాది జిల్లాలో 30 వేల ఎకరాల్లో పిఎండిఎస్ సాగు చేశారని ఈ ఏడాది పిఎండిఎస్ సాగు మరింత విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి విజయ్ కుమార్ తెలిపారు.అంతకు ముందు ప్రకృతి విధానంలో సాగు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ను ఆయన పరిశీలించారు.అనంతరం ప్రకృతి వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించిన పర్వత కొండబాబు,గుండ్ర గంగ, గవరసాని చంటబ్బాయి అనే రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ శాఖ ఏడి పి స్వాతి, మండల వ్యవసాయాధికారి సత్యనారాయణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



గొల్లప్రోలు మార్చ్ 25 మనం న్యూస్. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన సలాది వీర చక్రం తండ్రి సద్గురు వయసు 38 అనునాతను 23:3:2025వ తేదీన ఉదయం సుమారు 5 గంటలకు కాల్ కుర్చీలు తీర్చుకోవడానికి వెళ్లి కనిపించకుండా పోయినట్లు అప్పటినుండి అతని కోసం అతని భార్య పద్మలత అతని బావమరిది అయిన సతీశ్ లు వెతుకుచుండగా ఈరోజు అనగా 25 3 2020 ఐదో తేదీన ఉదయం చేబ్రోలు గ్రామం కోటంక చెరువులో చనిపోయి నీటిలో తేలియాడుచుండగా చూసిన అదే గ్రామానికి చెందిన శ్రీను అని వ్యక్తి మృతుని భార్యకు సమాచారం ఇచ్చినట్లు దానిపై మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాల కృత్యాలు తీర్చుకుని శుభ్రం చేర్చుకొనుచుండగా ప్రమాదవశాత్తు కోటంక చెరువులో ఉనికి చనిపోయినట్లుగా అనుమానం ఉన్నట్లు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గొల్లప్రోలు ఎస్సై శ్రీ ఎన్ రామకృష్ణ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు మృతునికి భార్య ఒక అమ్మాయి ఒక అబ్బాయి కలరు

## పిఠాపురంలో కాపులకుదక్కని మార్కెట్ కమిటీ.

గొల్లప్రోలు మార్చి25 మనం న్యూస్. పిఠాపురంలో జనసేన పార్టీ విజయానికి సహకరించిన సామాజిక వర్గం లో అగ్రస్థానం కాపులదే అని చెప్పాలి మరి అలాంటి కాపు సామాజిక వర్గానికి జనసేన పార్టీలో ప్రాధాన్యత ఎంత వివరాల్లోకి వెళితే పిఠాపురం జనసేనపార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు మంచినీటి ప్రాయంగా ఖర్చుపెట్టిన కాపు నేతలు పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులపై ఆశావహులు సంఖ్య పెద్దగా లేకపోయినా ఒకరు ఇద్దరు నేతలు పిఠాపురం మార్కెట్ కమిటీపై పెంచుకున్న ఆశలను జనసేన పార్టీ అధిష్టానం నీళ్లు జల్లిందని చెప్పాలి మరి. గత కాంగ్రెస్ వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు కాపులకు కేటాయిస్తే జనసేన పార్టీ అధిష్టానం వెనుక ప డిన వర్గానికి కేటాయించడంపై పిఠాపురం కాపు నేతలలోఅసంతృప్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది పిఠాపురం జనసేన పార్టీ మర్రి చెట్టునీడలోస్థానిక కాపునేత లకు చోటు లేదని నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి దీనిపై జనసేన పార్టీ అధిష్టానం పిఠాపురం కాపులకు ప్రాధాన్యత కల్పిస్తుందా లేదా అన్నది డాలర్ల ప్రశ్నగా మిగిలి పోయింది ముందు ముందు పిఠాపురం రాజకీయాలు ఎటు దారితీత్తయో ప్రజల ఆసక్తికరంగా చూస్తున్నారు

## ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్ లు పున:ప్రారంభం

**డా. ఎ. సిరి, డైరక్టర్, సెకండరీ హెల్త్ శాఖ**

విజయవాడ మార్చ్ 25 మనం బ్యూరో రాష్ట్రంలో సదరం స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం అవుతాయని రాష్ట్ర సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్వాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్ లు నిలిపివేయబడ్డాయన్నారు. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్ తో పాటు స్లాట్ లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ స్లాట్ లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు/జీజీహెచ్ లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

# జిల్లాలో 12 ఉప సర్పంచ్ ల, ఒక ఎంపిపి, రెండు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు




**మార్చి 27 వ తేదీ ఎన్నికల నిర్వహణా పై పంచాయతి రాజ్, రెవిన్యూ, పోలీస్, ఇతర సమన్వయ శాఖల అధికారులతో సమావేశం**

**ఎన్నికలను సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించాలి**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

రాజమండ్రి మార్చ్ 25 మనం ప్రతినిధి తూర్పు గోదావరి జిల్లాలో 12 గ్రామాలలో ఉప సర్పంచ్ ల, బిక్కవోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు , పెరవలి, రంగంపేట ల రెండు కో ఆప్షన్ సభ్యుల పరోక్ష ఎన్నికల ప్రక్రియను సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఆమేరకు అధికారులు బాధ్యత తో వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు స్పష్టం చేశారు .మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ సమావేశ మందిరంలో ఒక ఎంపిపి, రెండు కో ఆప్షన్ సభ్యుల, 12 ఉప సర్పంచ్ పరోక్ష ఎన్నికలకు ఎన్నికల అధికారులతో, సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ మార్చి 27వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లాలో 12 గ్రామాల కి చెందిన 12 మందికి ఉప సర్పంచ్ ఎన్నికలు, బిక్కవోలు ఎంపిపి అధ్యక్షులు , పెరవలి మండలం కో ఆప్షన్ సభ్యుల, రంగంపేట మండలం కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోకవరం మండలం - మల్లేశ్వరం, కొవ్వూరు మండలం - పెనకనమెట్ట, రాజానగరం మండలం - పాత తుంగపాడు, గోపాలపురం మండలం - కొవ్వూరుపాడు , వెంకటాయపాలెం, తాళ్లపూడి మండలం - తాళ్లపూడి, అనపర్తి మండలం - లక్ష్మీనరసాపురం, రంగంపేట మండలం - మర్రిపూడి, కడియం మండలం - మురమండ, సీతానగరం మండలం మునికూడలి, ఉండ్రాజవరం మండలం - ఉండ్రాజవరం గ్రామా ల్లో ఉప సర్పంచ్ లకు ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపారు. ఎన్నికల నిర్వహించే సమ యంలో ఎన్నికల అధికారులు ఏదైనా కారణంతో ఉప సర్పం చ్ ఎన్నిక నిర్వహించలేని పక్షంలో తదుపరి రోజూ శెలవు సెలవు దినం అయినప్పటికీ, కానప్పటికీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఉప సర్పం చ్ ఎన్నిక నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిలిపివేయు కారణాలను లిఖితపూర్వకంగా నమోదు చేసి ఉప సర్పంచ్ ఎన్నికను ఇతర తేదీన నిర్వహించేందు కు ఆదేశించవచ్చు, అనుమతించవచ్చు అని తెలిపారు.ఎన్నికల నిర్వహించే సమయంలో పోలీసు బందోబస్తు పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. మార్చి 27 ఉదయం 11 గంటలకి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఉపసర్పంచ్ ఎన్నికల నియమావళి 2006 ప్రకారం ఎన్నికల నిర్వహించా ల్సిందిగా జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఏదైనా సభ్యుడు ఉప సర్పంచ్ ఎన్నిక కోసం ఒక్క సభ్యుని మాత్రమే ప్రతిపాదించాలని తెలిపారు. మరొక సభ్యుడు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రతిపాదించ బడిన, మద్దతు పొందిన అందరి అభ్యర్థుల పేర్లను సమావేశా అధ్యక్షుడు చదివి వినిపించాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు నామినేషన్ ఉపసంహరణకు 30 నిమిషాల సమయం ఇవ్వబడుతుంది అన్నారు. ఒకే ఒక అభ్యర్థి చెల్లుబాటు అయ్యే విధంగా నామినేట్ అయితే వారిని ఎన్నికైనట్లుగా ప్రకటించాలన్నారు. సమావేశ అధ్యక్షుడు ఉప సర్పంచ్ అభ్యర్థి పొందిన ఓట్ల సంఖ్యను లెక్కించి, ప్రతి అభ్యర్థి వచ్చిన ఓట్లను ప్రకటించాలన్నారు. ఎక్కువ ఓట్లు పడిన అభ్యర్థులు ఎన్నికైనట్లుగా ప్రకటించాలన్నారు.మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల కోసం 27.03.2025న ఉదయం 10.00 గంటలకు ముందు నామినేషన్ల స్వీకరణ పూర్తి చెయ్యాలి. అనంతరం నామినేషన్ల పరిశీలన ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల లోగా పూర్తి చెయ్యాలి. చెల్లుబాటు అయ్యే నామినేట్ అభ్యర్థుల జాబితా ప్రచురణ మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రకటించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థిత్వం ఉపసంహరణ సమయం మధ్యాహ్నం 1.00 గంట వరకూ ఉంటుందన్నారు. గత సమావేశాలలో ప్రమాణం చేయని సభ్యులు ఎవరైనా ఉంటే, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ప్రమాణం చేయిస్తారన్నారు. పరోక్ష విధానంలో మ.1.00 గంట నుంచి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుంది. ఎన్నికలు పూర్తయిన అనంతరం ఫలితాల ప్రచురణ చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ టి సీతారామమూర్తి, అదనపు ఎస్పీ ఏ వి సుబ్బరాజు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కాకినాడ జెడ్పీ డిప్యూటి సీఈవో ఎస్. రామ్ గోపాల్, ఏలూరు జెడ్పీ ఇంఛార్జి సీఈవో కే. భీమేశ్వర్ , ఎడి మార్కెటింగ్ ఎమ్ సునీల్ వినయ్ లతో పాటు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతామణి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఎం నాగలత, వై. అమ్మాజీ, ఎస్. ఈ, ఆర్డ బ్ల్యూఎస్ బీవీ గిరి డిఎస్పీ లు భవ్య కిశోర్, వై. శ్రీకాంత్, బి. విద్యా, ఎంపిడివోలు , ఈవో పీఆర్డి లు, తదితరులు పాల్గొన్నారు

## ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి మద్దతు

**ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించాలని పిలుపు**






విజయవాడ మార్చ్ 25 మనం ప్రతినిధి ఉండి ఎమ్మెల్యే మరియు ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు , అమరావతి చిత్రకళ వీధికి తన మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తో కలిసి, ఈ గొప్ప కళా ఉత్సవాన్ని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అనేక కళా రూపాలకు నిలయంగా ఉంది. ఇలాంటి వేదికలు కళాకారులను ప్రోత్సహించడానికి ఎంతో అవసరం. మన కళారూపాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా అందరం కృషి చేయాలి." అని అన్నారు.కళాకారులను ప్రోత్సహించడానికి తన మద్దతుగా స్వయంగా ఒక చిత్రానికి బ్రష్ స్ట్రోక్ వేసి, కళా సమాజానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చిన రఘురామకృష్ణ రాజు గారికి తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తేజస్వి గారు కళాకారుల సమాజాన్ని బలోపేతం చేసే ఇలాంటి ప్రోత్సాహం ఎంత ముఖ్యమో వివరించారు.కళాకారులు వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొని ఈ విశిష్టమైన కళా వేడుకలో పాల్గొనవచ్చు.

## ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్ లు పున:ప్రారంభం

**డా. ఎ. సిరి, డైరక్టర్, సెకండరీ హెల్త్ శాఖ**

విజయవాడ మార్చ్ 25 మనం బ్యూరో రాష్ట్రంలో సదరం స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం అవుతాయని రాష్ట్ర సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్వాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్ లు నిలిపివేయబడ్డాయన్నారు. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్ తో పాటు స్లాట్ లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ స్లాట్ లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు/జీజీహెచ్ లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

## వాహనాల బహిరంగ వేలం



రాజమండ్రి మార్చ్ 25 మనం ప్రతినిధి ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు తూర్పు గోదావరి జిల్లా రవాణా అధికారివారి కార్యాలయము రాజమహేంద్రవరం నందు జప్తు చేయబడిన వాహనములకు బహిరంగవేలం నిర్వహించబడుతుందని జిల్లా రవాణా అధికారి ఆర్ . సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా రవాణాశాఖధికారి ( ఆర్టీవో) వారి కార్యాలయ ప్రాంగణంలో ప్రస్తుతం వున్న కండీషన్ లో వేలం వేయబడును కావున ఆసక్తిగల అభ్యర్థులు బహిరంగవేలంలో పాల్గొనువారు ముందుగా వాహనములు తనిఖీ చేసుకొని తదుపరి ఈ కార్యాలయము నందు వేయు వేలం పాటలో పాల్గొనువారు రూ.2,000/- లు ముందుగా డిపాజిట్ చేయవలెను. వేలం అయిన తరువాత కట్టిన డిపాజిట్ తిరిగి చెల్లించబడును. వేలం పాటలో పాల్గొను వ్యక్తి రూ.200/- లు సర్వీస్ చార్జీ నిమిత్తము చెల్లించవలెను. సర్వీస్ చార్జి తిరిగి ఇవ్వబడదు. వేలం పాటలో వాహనము పొందిన వ్యక్తి సంబంధిత జి.ఎస్.టి. చెల్లించవలెను."పాట దారుడు వేలం సొమ్మును 50% వెంటనే చెల్లించ వలెను." మిగిలిన 50% 48 గంటల వ్యవదిలో చెల్లించవలసి యున్నది లేనిచో వేలం రద్దు చేయబడును.వేలం పాటలో వాహనం పొందిన పాటదారుడు డిపాజిట్ మినహా మిగిలిన సొమ్మును, పాట మొత్తముపై జి.ఎస్.టి. చెల్లించి వాహనము విడుదల పొందవలెను.'వేలంపాట తేదీని మార్చుటకు వేలంపాటను రద్దు పరచుటకు, జిల్లా రవాణా అధికారి, రాజమహేంద్రవరం వారికి పూర్తి హక్కు కలదు"

## ఈ నెల 31 లోపు ఆస్థి పన్ను బకాయిలు చెల్లించండి

**వడ్డీలో 50 శాతం రాయితీని పొందండి**

**అనురాధ, అడిషనల్ డైరక్టర్, పురపాలక శాఖ**

విజయవాడ మార్చ్ 25 మనం ప్రతినిధి ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషినల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్థ సంవత్సరానికి జూన్, రెండవ అర్థసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్లు మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.